పుంగనూరు ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం : జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర ప్రభుత్వం జలవనరుల శాఖపై నిర్లక్ష్యం వహిస్తుందనే కారణంతో ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల పర్యటన స్వాగతిస్తున్నామనీ,అయితే ప్రాజెక్టుల పర్యటన పేరుతో రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని చూడటం సరైన పద్ధతి కాదని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడారు. పుంగనూరు ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి ఘటనలో సమాజానికి రాష్ట్రానికి మంచిది కాదని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలీసులపై తన కార్యకర్తలను ప్రేరేపించి సుమారు 50 మంది పోలీసులు క్షతగాత్రులైన ఈ చర్యను ఖండిస్తూ చంద్ర బాబు నాయుడు పోలీస్ శాఖకు క్షమాపణలు కోరాలని అన్నారు. ఇటువంటి ఘటనలతో రాబోయే తరాలకు రాష్ట్రానికి ఎటువంటి సందేశాన్ని చంద్ర బాబు నాయుడు పంపిస్తున్నారని ప్రశ్నిం చారు. చంద్రబాబు నాయుడు తన కుమారుడు చేస్తున్న యాత్రలకు ప్రజల్లో స్పందన కరువైన నేపథ్యంలో అసహనానికి లోనై ముఖ్యమంత్రి పట్ల, ప్రభుత్వం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారనిమజ్జి శ్రీనివాసరావు అన్నారు. సుదీర్ఘకాలం ముఖ్య మంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు ఇతర ప్రతిపక్ష నాయకులు ఒక ముఖ్యమంత్రి గారి పట్ల నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ నెల విజయ నగరం జిల్లాలో ప్రాజెక్టుల పర్యటనకు విచ్చేస్తున్న ఆయన ఈ జిల్లాలో అన్ని నేనే చేశాను అని చెబుతారని కానీ జిల్లా ప్రజానీకం నమ్మే పరిస్థితుల్లో లేరని ఈ జిల్లా అభివృద్ధికి కారకులెవరో స్పష్టమైన అవగాహన వారికి ఉందని అన్నారు.

రైతుల శ్రమదానంతో కాలువ పూడిక తీతలు

విశాలాంధ్ర - జామి : మండలంలోని తాండ్రంగి స్మశానం వద్దనున్న రొబ్బి వాని డ్యాం కాలువ పూర్తిగా పూడికలతో నిండిపోవడంతో నీరురాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై మాజీ జడ్పిటిసి బండారు పెద్దబాబు జిల్లా గ్రీవెన్స్ లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా తగిన స్పందన లేకపోవడంతో ఆదివారం జామికి చెందిన దాదాపు 100 మంది రైతులతో కలిసి కాలువలో పూడిక తీత పనులు చేపట్టారు. శ్రమదానంతో రైతులు చేసిన ఈ పూడిక తీత కారణంగా పంటచేలుకు, చెరువులకు నీరు సకాలంలో చేరుతుందని తెలిపారు. పూడికతీత పనులను ఇరిగేషన్ ఏవి ఏఈ కృష్ణమూర్తి స్వయంగా పరిశీలించారు..

ప్రతి ఒకరు చెట్లు నాటాలి

విశాలాంధ్ర - చీపురుపల్లి : జి.వి.ఆర్ కాలేజ్ గ్రౌండ్ ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో స్నేహి తులు. దినోత్సవం సందర్భంగా, గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమాంలో బాగంగా మొక్కలు నాట్టడం జరిగింది. ఆశయ సంస్థ అధ్య క్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ఇంటి వద్ద ప్రజలు మొక్కలు నాట్టాలని, ప్రతి ఊరు పచ్చ దనంతో నింపడమే.లక్ష్యంగా యువత పని చేయా లని ప్రతి ఒకరు ప్రకృతిని కాపాడు కోవాలని తద్వారా కాలుష్యం నివారించ గలరని వారంలో ఒక సారి వాహనాలు వదిలి నడక, సైకిల్ తొక్కడం, బస్సు లో ప్రయాణం సాగించాలని అలాగే ప్లాస్టిక్ కవర్‌లను వాడకం తగ్గించాలని వర్షం నీరూను ఒడిసి పట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ సభ్యులు రామకృష్ణ, చంటి, లక్ష్మణ,లోకేష్, గణేష్, రమణ, యువత పాల్గొన్నారు.

కరెంట్ ఇస్తే కంపెనీ పేలు పోతుందా ?

- కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కైన అధికారులు
- పన్ను కడతామన్న కట్టించుకొని పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర - పూసపాటిరేగ : బడా కంపెనీల అడుగులకు మడుగులొత్తుతున్న గవర్నమెంట్ అధికారులు కంపెనీ వాళ్ళు చేస్తే అది ఒప్పు నిరుపేద లు పొట్ట కూటికై చేస్తే అది తప్పు. ప్రజా సంక్షేమం కోసమే మేము ఫార్మా కంపెనీ నిర్మిస్తామని ప్రభుత్వం చెప్పుకుంటుంది . స్థానికుల అభివృద్ధి కోసమే అని పెద్దపెద్ద మాటలు చెబుతోంది కంపెనీ లు మండలంలో మైలాన్ కంపెనీ కూడలి వద్ద గత 30 సంవత్సరాలుగా చిన్న చిన్న టిఫిన్ కోట్లు, కిల్లి బడ్డీలు, బార్బర్ షాప్ లు అలాంటి ఏర్పాటు చేసుకొని పేద ప్రజలు కొన్ని కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి గత కొంతకాలంగా జరుగుతున్న దొంగతనాలు దృశ్య విద్యుత్ కనెక్షన్ కావాలని స్థానిక విద్యుత్ అధికారిని సంప్రదించగా వ్యాపార అవసరాల కింద విద్యుత్ ఇచ్చుటకు మాకు ఎటువంటి ఇబ్బంది లేదని కాకపోతే వ్యాపారం నడుపుతున్నట్టుగా గాని నివసిస్తున్నట్టుగా గాని స్థానిక పంచాయతీ కార్యదర్శి దగ్గర అంగీకర పత్రాన్ని తీసుకురమ్మని చెప్పడం జరిగింది అయితే కార్యదర్శి దగ్గరికి వెళ్లి మేము చిన్న బడ్డీలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న విద్యుత్ మీటర్ ఇవ్వటానికి అధికారులకు కావలసిన అక్కడ ఉండున్నట్లుగా ధ్రువపత్రం ఇప్పించమనగా సెక్రెటరీ వాళ్ళపై విరుచుకుపడింది మీరు అక్కడ బడ్డీ పెట్టుకొని జీవించడం కంపెనీ వాళ్ళకి ఇష్టం లేదని మీ వల్ల చుట్టుపక్కల ఇటువంటి కట్టడాలు ఉండడానికి మేము ఒప్పుకోమని మీకు కరెంటు ఇస్తే ఏదైనా యాక్సిడెంట్ జరిగితే కంపెనీ కాలిపోతుంది అని అర్థంపర్థం లేని మాటలు చెప్పి పంపిస్తుంది నిజానికి వాళ్లు ఉన్న స్థలం ఆర్ అండ్ బి గవర్నమెంట్ స్థలమే కానీ వాళ్ళు అక్కడ చిన్న వ్యాపారం చేసుకోవడం వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేదు. వాళ్లు ఎంత ప్రదేశాన్ని అయితే గవర్నమెంట్ స్థలాన్ని వాడుకుంటున్నారు అంతకు మించిన అదే లైన్ లో స్థలాన్ని కంపెనీ కూడా వాడుకుంటుంది కంపెనీ వల్ల రోడ్లు పాడైపో తున్నాయి వాటర్ ప్లాట్ ఫామ్స్ కట్టేశారు వాహనాల తారు రోడ్డు దిగకుండా రోడ్డుకు ఆనుకునే సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు కంపెనీకి వెళ్తున్న కరెంటు కూడా ఆర్‌ఎంబి రోడ్ లోనే ఏర్పాటు చేసు కున్నారు. ఆ కంపెనీ నిర్మించిన స్థలంలో ఒక వాగు ఉండేది కొండపై నుంచి నీరు వచ్చి కొవ్వాడ చెరువు మీదుగా అన్ని చెరువులు కి వెళ్ళేది అది కప్పేసి మరీ కంపెనీ కట్టారు ఇవేవీ ఆ కార్యదర్శి కనబడలేదు. అధికారులకి కనబడలేదు. ఎందుకు కనబడవో అందరికీ తెలుసు. బిరియాని తినే పెద్దలకి పేదలు తినే గంజినీళ్ళ మీద ఆశ ఎందుకో తెలియదు. నిజంగా కంపెనీ పరిసర ప్రాంతాల్లో బడ్డి కోట్లు వంటివి ఉండకూడదని నిజమైతే పక్క జిల్లాలో ఉన్న పైడిభీమవరం ప్రతి కంపెనీ చుట్టూ గేట్లు దగ్గరలో కూడా అనేక వాణిజ్య సముదాయాన్ని వాళ్లే ఎంకరేజ్ చేస్తున్నారు వాళ్లకు లేని అడ్డు ఈ ఒక్క కంపెనీకి ఎందుకు వచ్చిందో అధికారులే చెప్పాలి ఇప్పటికైనా అధికారులు వాళ్లను గుర్తించి బ్రతుకుతెరువుకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

రక్తదాతలు.. ప్రాణదాతలు : ఉప సభాపతి కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆపద సమయంలో ప్రాణాలను నిలిపే రక్తదాతలు అభినందనీయులని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా విజయ నగరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయనగరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. మంచి కార్యక్రమం తలపెట్టారని తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావుతోపాటు, అధికారులను, ఉద్యోగులను అభినందించారు. రక్తదానానికి ముందుకొచ్చిన దాతలను ప్రశంసిస్తూ.. పండ్లు పంచిపెట్టారు.

బోరు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - భోగాపురం : రెడ్డి కంచేరు నూతన జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా బోరు నిర్మాణానికి పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆదివారం సర్పంచ్ బైరెడ్డి రమణ రెడ్డి కొబ్బరికాయ కొట్టి బోరు నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ బైరెడ్డి రమణ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజకుమార్, వైసీపీ నాయుకులు శీరపు వంశీరెడ్డి, బైరెడ్డి దుర్గయ్యరెడ్డి, బొల్లింకల చిన్నయ్య, శీరపు నరిసింగ్ రావు, బైరెడ్డి గురయ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - దత్తిరాజేరు : గజపతి నగరం కేంద్ర కార్యా లయం మరుపల్లి వద్ద ఆది వారం జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమా వేశం నియోజక వర్గ నాయకులు మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లె కు జనసేన పార్టీని బలోపేతం చేస్తూ బూత్ కమిటీలను ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో జెనసేన నాయకులు ఆధాడ మోహనరావు, యువ నాయకులు సామిరెడ్డి లక్ష్మణ, బెజవాడ అనిల్, చరణ్, సూర్య, అశోక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ నగర్ అభివృద్ధికి చర్యలు : కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : నగరంలోని 50వ డివిజన్ పరిధి వైఎస్సార్ నగర్ లో పూర్తి స్థాయిలో మౌలిక సదు పాయాలు కల్పనకు స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి చర్యలు తీసుకుంటున్నారని నగర ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్ తెలిపారు. ఆదివారం వైఎస్సార్ నగర్ లో సుమారు రూ. 55 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు రెడ్డి తో కలిసి ఫ్లోర్ లీడర్ రాజేష్ మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాంతానికి గతంలోనే రూ.1.50 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని.. అదనంగా మరో రూ.70 లక్షలు కూడా మంజూరయ్యాయని తెలిపారు. ఇంకా గృహాలు కావాలని దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని పరిశీలించి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, కార్పొరేటర్ పి.ఆదిలక్ష్మి, జోనల్ ఇన్చార్జ్ ముచ్చు శ్రీను యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లో పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న 'అన్న క్యాంటీన్'లో పౌష్టికాహారాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. ఆదివారం 4వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు మాజీ ఎమ్మెల్యే కోళ్ల భోజనం వడ్డించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ శ్రామికులు, పేదలు చక్కటి పౌష్టికాహారం తిని బలవర్ధులు కావాలని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనాలు చేసి బాగా పని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, యువత ఎన్.టి.ఆర్, పెదగాడ రాజు, పండు, బడిగంట రవీంద్ర, సనివాడ కాళిదాసు, హైటెక్ సురేష్, గనివాడ బంగారునాయుడు, వెలమ కార్పోరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్ కుమార్, కోళ్ల సన్యాసయ్య, మోపాడ చిన్నికృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డికి మరో అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : సంక్షేమ పథకాలందించి పేద ప్రజలకు మేలుచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం బొప్పడాంలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అలాగే లబ్ధిదారులకు ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. కొంతమంది ఒకే కుటుంబంలో రెండు సామాజిక పింఛన్లు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే గ్రామంలో సీసీ రహదారులు, డ్రెయినేజీలు నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామాల అభివృద్ధి వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైసిపి మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం, టూరిజం డైరెక్టర్ రేగాన, సర్పంచి అంబళ్ల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం...రూ.3 లక్షలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని చామలాపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో పూరి ఇల్లు దగ్ధం మయింది.ఈ ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మీగడ లక్ష్మీకాంతం వంట చేస్తూ ఎండు మిరపకాయల కోసం షావుకారుల ఇంటికి వెళ్ళింది. ఇంతలో మంటలు సెలరేగి పొయ్యికి ఆనుకొని ఉన్న కమ్మలకు అంటుకోగా మంటలు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. ఇంట్లోనే గ్యాస్ బండ ఉండడంతో భయ భ్రాంతులకు గురైన గ్రామస్తులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నం చేసిన ఎక్కువ అవ్వడంతో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు వరి ఉడుపుల నిమిత్తం లక్ష్మీకాంతం దాయాదుల దగ్గర అప్పుగా తెచ్చుకున్న రూ.70 వేలు తులవున్నార బంగారపు తాడు, కష్టపడి కూల్ చేసి సంపాదించిన మరో రూ.10 వేలు అగ్నికి ఆహుతి అవుతయ్యాయని లక్ష్మీకాంతం గొల్లుమంటుంది. మంటల్లో సిక్కుకున్న గ్యాస్ బండను పైకి తీసి పెట్టడంతో ప్రాణాలు దక్కాయంటూ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

శాఖా గ్రంధాలయంలో చదవడం అంటే మాకు ఇష్టం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం శాఖా గ్రంధాలయంలో చదవడం అంటే మాకు ఇష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి సిహెచ్.కృష్ణమూర్తి మాట్లా డుతూ విధ్యార్థులతో చిల్డ్రన్స్ క్లబ్ లోనీ విధ్యార్థులకు ప్రతి ఆది వారం పుస్తక పఠనం, క్విజ్, వ్యాసరచన పోటీలును నిర్వ హిస్తున్నాము, తద్వారా విధ్యార్థులు గ్రంధాలయంను వినియోగించుకుంటారు. మరియు ఆదివారం అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.

ఆడుదాం ఆంధ్రా లోగో, మస్కట్ పోటీలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆడుదాం ఆంధ్రా క్రీడల లోగో, మస్కట్ లను రూపొందించుటకు పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఆడుదాం ఆంధ్రా క్రీడలకు లోగో, మస్కట్ రూపొందించుటకు పోటీలను పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయం విద్యార్థులతో పాటు, ఆంధ్ర ప్రదేశ్ పౌరులు ఎవరైనా పాల్గొన వచ్చని తెలిపారు. మంచి ఆలోచనా విధానంతో చక్కటి సృజనాత్మకత కలిగిన లోగో, మస్కట్ లు రూపొందించిన వారికి మొదటి బహుమతి రూ.50 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.20 వేలుగా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. పోటీలు అన్ లైన్ వెబ్ సైట్ లో ఆగస్టు 1వ తేది నుండి 7వ తేది వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.7వ తేది సాయంత్రం పోటిలపై తుది నిర్ణయం ప్రకటిస్తారని చెప్పారు. “ఆంధ్ర ప్రదేశ్ లో క్రీడలు, ఆరోగ్యం, దృఢత్వం ప్రోత్స హించడం" శీర్షికన పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. లోగో డిజైన్ తో పాటు తెలుగులో టాగ్ లైన్ సమర్పించాలని, మస్కట్ కు ప్రత్యేకంగా సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు లోగో, మస్కట్ లలో ఒకదానికి లేదా రెండు పోటీలలో పాల్గొనవచ్చని అన్నారు. అభ్యర్థులు క్రియేటివ్ కార్నర్ సెక్షన్ లేదా ఇ మెయిల్ ఐడి ద్వారా ఎంట్రీ లను సమర్పించవచ్చని ఆయన చెప్పారు. ఎంట్రీల వివరాలను సంక్షిప్తంగా తెలియజేయాలని, విజేతగా నిలిచిన లోగో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ప్రభుత్వానికి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. లోగోలో ఎటువంటి అభ్యంతరకర సన్నివేశాలు, పదాలు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. లోగో, మస్కట్ ను సొంతంగా రూపొందించాలని, దేనికి అనుకరణ ఉండరాదని, ఇండియన్ కాపీ రైట్ చట్టం, 1957కు లోబడి ఉండాలని ఆయన వివరించారు. ఇతరులను అనుకరించి రూపొందించిన లోగో, మస్కట్ లపై సమర్పించిన అభ్యర్థులు బాధ్యత వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. లోగో కలర్ లో డిజైన్ చేయాలని, డిజిటల్ విధానంలో రూపొందించాలని, హై రిజల్యూషన్ (కనీసం 300 డి.పి.ఐ) లో ఉండాలని, జెపిఇజి లేదా పిఎన్జి లేదా పి.డి.ఎఫ్ ఫార్మాట్ లో అప్ లోడ్ చేయాలని, వెబ్ సైట్, సామాజిక మాధ్యమాలు, పేపర్లపై ముద్రణకు అనుగుణంగా ఉండాలని ఆయన వివరించారు. సృజనాత్మకత, వాస్తవికత (ఒరిజినాలిటి), కూర్పు, సాంకేతిక ప్రతిభ, కళాత్మకత, కనిపించే విధానం తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంపిక కమిటీదే తుది నిర్ణయం అన్నారు.ఈ సమావేశంలో పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథరావు, డి.ఎస్.పి జి.మురళీధర్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వరరావు, పాలకొండ డిఎల్‌డిఓ గోపాలకృష్ణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నీచ రాజకీయాలు మానుకోవాలి

పుంగనూరు ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : చంద్రబాబు నీచ రాజకీయాలు మాను కోవాలని శాసన సభ్యులు అలజంగి జోగారావు అన్నారు ఇటీవల పుంగ నూరులో జరిగిన ఘటనపై ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. పుంగనూరులో హింసను ప్రేరేపించడమే కాకుండా, లా అండ్ ఆర్డర్ ను సవ్యంగా నిర్వహిస్తున్న పోలీసులపైన దాడి చేసి, 40 మందికి పైగా పోలీసుల రక్తం కళ్ళజూశారనిబహుశా ఇటువంటి సంఘటన రాష్ట్ర చరిత్రలోనే లేదు అని అన్నారు. శవాలతో శవ రాజకీయం చేయాలని చంద్రబాబు తాపత్రయ పడుతున్నారన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో, చంద్రబాబు ఆదేశాలతో ఒక పక్కా ప్లాన్ తో దాడి చేస్తే... కనీసం ఆ దాడిని ఖండించకపోగా, టీడీపీ వారు దెబ్బలు తిన్నట్టు ఈరోజు పత్రికల్లోనూ, టీవీల్లోనూ చూపించారంటేఇంతకంటే ఇంకొక దుర్మార్గం ఉంటుందాఅని మీడియా ముఖంగా ప్రశ్నించారు. పుంగనూరులో గెలిచే సత్తా చంద్రబాబుకు లేదని, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. ప్రాజెక్టులపై యుద్ధ భేరి పేరుతోచంద్రబాబు నాయుడు ప్రాంతాల మధ్య విద్వేషాన్ని రగిలిస్తూ, స్థానికంగా ఎక్కడికక్కడ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొడుతూ.. దాడులకు ఉసిగొల్పుతూ, తనను రాజకీయంగా పాతాళానికి తొక్కేసిన రాష్ట్ర ప్రజలపై యుద్ధం ప్రకటించాడన్నారు. అధికారం కోసం బరితెగిస్తూ.. రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చాలని ఒక క్రూర ఆలోచన చేస్తున్నాడని అధికా రమే పరమా వధిగా.. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని తగలబెట్టాలని చూస్తున్న తీరు నేడు ప్రజలకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. 2024లో ప్రజలు తప్పక బుద్ధి చెప్పి తీరుతారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారితో పాటు వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధ రావు బంకూరు రవికుమార్ ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైసిపి సీనియర్ నాయకులు భీమవరపు కృష్ణమూర్తి, యాళ్ల ఈశ్వర ప్రతాప్, యాల్ల శ్రీరాములు, త్రినాధ తదితరులు వెంట పాల్గొన్నారు.

తుప్పలు డొంకలతో కాలువ, ఆయకట్టు పొలాలకు సాగునీరు వచ్చేది ఎలా ?

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు

విశాలాంధ్ర - గరుగుబిల్లి/బెలగాం : జంఝావతి కాలువలో నీరు విడుదల చేసి 15 రోజులు కావస్తున్న ప్రాజెక్టుకు సమీపంలో ఉన్న ఆయక కుటుంబంలో కూడా సాగునీరు ఇవ్వలేని దీనస్థితిలో ప్రభుత్వం ఉందంటే సిగ్గుపడాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఆగస్టు ఆరో తేదీ వచ్చినప్పటికి ఉభాలు వేయుటకు ఇదే సరైన సమయమని, దురదృష్టకర మేమిటంటే ఒకవైపు సరివడ వర్షాలు లేవు, జంఝావతి నుంచి నీరు రాదు పంటలు పండించేది ఎలా అని పార్వతీపురం మన్యం జిల్లా రైతు సంఘం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గరుగుబిల్లి మండలం కొంకడివరం గ్రామం వద్ద కాలువను అయకట్టు రైతులతో ఆదివారం పరిశీలించారు. తుప్పలు, డొంకలతో నిండిపోయిన కాలువ పరిస్థితి సంబంధిత అధికారులకు పట్టడం లేదని నిరసన తెలిపారు. ప్రభుత్వ గత నాలుగుఏళ్లుగా సాగునీటి వనరులను, కాలువల మరమ్మతులకు కావలసిన నిధులను కేటాయించక పోవడం వంటి వ్యవసాయ తిరోగమన చర్యల వల్ల రైతుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కాలువలో పార్వతీపురం డిగ్రీ కాలేజీ ప్రక్కన మరియు అనేక చోట్ల గుర్రపు డెక్క, తూటుబడ్లు, తుప్పలు, డొంకలు, గడ్డి తదితరాలతో కాలువలు మూసుకు పోయాయని, వాటిని తొలగించాలన్న కనీస ఆలోచన కూడా సంబంధిత అధికారులు చేయకపోవడం సరికాదన్నారు. జంఝావతి ప్రాజెక్టు ఇంజనీర్ల నిర్లక్ష్యనికి నిరసనగా వారం, పది రోజుల్లో ఆందోళన తప్పదని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కాలువలో పూడికలను, తుప్పలను, డొంకలను తొలగించి పనులు చేయించి ఉంటే ఈరోజు ఆయకట్టు రైతులకు ఈ దీనాస్థితి పట్టేది కాదని అధికారులు నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనం అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎందుకు ఉన్నారో, ఏం చేస్తున్నా వారికే తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. బటన్ నొక్కాను డబ్బులు పడుతున్నాయి కనుక ఓట్లు వేస్తారులే అని జగన్మోహన్ రెడ్డి అనుకుంటే పొరపాటని, రైతులు తమ బాధలను తీర్చుకొనుటకు సమయం కోసం ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తించా లన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తన కోటాలో గల నిధులను విదిలించి కాలువలో పూడికలను, తప్పులు, డొంకలను తొలగించే సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయకట్టుకు సాగు నీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొంకిడి వరం గ్రామ సర్పంచ్ అల్లు అప్పలనాయుడు, పప్పల చిన్నం నాయుడు, సీతం నాయుడు, యేగిరెడ్డి శ్రీరాములు, వడాల పైడయ్య, అల్లు కృష్ణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మండల విలేకరులకు సత్కారం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో 25 ఏళు పాటు పత్రికరంగంలో విశేష సేవలు అందిస్తున్న మండల సాక్షిదినపత్రిక రిపోర్టర్ పోల కోటేశ్వర రావు, విశాలాంధ్ర సీతానగరం మండల, స్టాఫ్ రిపోర్టర్ గా వ్యవహరిస్తున్న మంతిని రమేష్‌లను ఆదివారం ఉమ్మడి విజయనగరం జిల్లా కేంద్రంలో మెమెంటో, దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా యూనియన్ నాయకులు సమక్షంలో ఇద్దరినీ సత్కరించారు. కొత్తగా విజయనగరం జిల్లా యూనియన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అల్లు సూరిబాబు(సాక్షి బ్యూరో), పాత్రో (సూర్య స్టాఫ్ రిపోర్టర్) లు రమేష్, కోటేశ్వరరావులను అభినందించారు. సుదీర్ఘ కాలంగా విలేకరులగా చేయడంతో దక్కిన గౌరవంగా భావిస్తున్నామని వారు తెలిపారు.

ఐటీడీఏ దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - సీతంపేట : సీతంపేటలో నూతనంగా నిర్మించిన దుకాణాలను అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు దరఖాస్తులను కోరుతున్నట్లు సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీతంపేట మెయిన్ రోడ్ లో గల కమ్యూనిటీ భవనం ఎదురుగా దుకాణాలను నూతనంగా నిర్మించడం జరిగిందని, నెలసరి అద్దె రూ6 వేలు రూపాయలు ప్రాతిపదికన, గుడ్ విల్ రెండు లక్షల రూపాయలు డిపాజిట్ గా కేటాయించుటకు నిర్ణయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ఎస్సీ కమీషన్ సభ్యురాలు జయమని

విశాలాంధ్ర - పార్వతీపురం : మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురైనట్టు సమచారం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని ఆదివారం కృష్ణపల్లి వెళ్లి పరామర్శ చేశారు. త్వరగా కోలుకోవాలని కోరారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఆమెతోపాటు రామారావు మాస్టారు, మాధవ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ వసతి గృహాల్లో పటిష్ట చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - బెలగాం : పాములతో, విష జ్వరాలతో ఆశ్రమ వసతి గృహాల్లో గిరిజన విద్యార్థులు మెలగ వలసిందేనా లేక పటిష్ట చర్యలు తీసుకుంటారా అని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు విష జ్వరాలతో అల్లాడుతుంటే మరో ప్రక్క విద్యార్థులు పడుకున్న పక్కలో విష పాములు సంచరిస్తూ ఉండడం విభ్రాంతి కలిగిస్తుందని ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా జిల్లా అధికారులు పట్టనట్లు వ్యవహరించడం విచారించదగ్గ విషయం అన్నారు. టిక్కబాయి ఆశ్రమ పాఠశాలలో గతంలో పాము కాటుకు ఒక విద్యార్థి చనిపోతే దానిని గుణపాఠంగా తీసుకోకుండా మరొక విద్యార్థి పాము కాటుకు గురవడం గిరిజన విద్యార్థుల పట్ల, గిరిజనుల పట్ల జిల్లా అధికారుల నిర్లక్ష్య వైఖరి తేటతెల్లమవుతుందన్నారు. విద్యార్థుల మరణాలు లేకుండా చూడాలని, వసతి గృహాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలని, వైద్య శిబిరాలు నిర్వహించి ఎఎన్ఎం లను నియమించాలని, మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మినరల్ వాటర్, దోమతెరల సదుపాయం కల్పించాలని చేస్తున్న డిమాండ్లు, కేవలం డిమాండ్లగానే మిగాలి పోతున్నాయని, ఈ విషయంలో మార్పు గాని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులకు భరోసా గాని కల్పించలేకపోతున్నారన్నారు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలు/కళాశాలలకు చెందిన వసతి గృహాలలో విద్యార్థులు మృత్యువాత పడడం సాధారణంగా మారిందన్నారు. అలాగే వసతి గృహాలలో మెనూ సక్రమంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టలేక పోవడం, విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే ఇమ్యూనిటీ పెరిగి రోగాలను తట్టుకునే శక్తి లేకపోవడం తరుచూ జరుగుతుందన్నారు. వసతి గృహాల నుండి ఇళ్లకు వెళ్లే విద్యార్థులను ఆయా గ్రామా లలో వైద్య సిబ్బంది పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, పచ్చకామెర్లు, కండ్ల కలకలు తదితర రోగాలు విజృంభించాయని వాటిపట్ల విద్యార్థులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, పువ్వల ప్రసాద్, తేజేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదర్శ రైల్వే స్టేషన్ తో అధునిక హంగులు : వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం రైల్వే స్టేషన్ త్వరలోనే ఆధునిక హంగులు, అధునాతన సౌకర్యాలతో మోడల్ స్టేషన్ గా రూపాంతరం చెందనుందని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా దేశంలోని 508 రైల్వే స్టేషన్ల పునారాభివృద్ధికి వర్చువల్ విధానంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం శంకుస్థాపన చేశారు. వీటిలో విజయనగరం రైల్వే స్టేషన్ ఒకటి. ఈ కార్యక్రమాన్ని విజయనగరం రైల్వే స్టేషను నుంచి ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, శాసన మండలి సభ్యులు పెనుమత్స సురేష్ బాబు ముఖ్య అతిథులుగా వీక్షించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ విజయనగరం రైల్వే స్టేషన్ ను కూడా అభివృద్ధికి ఎంపిక చేయడంపై ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి అనేది ఒక రోజులోనో.. నెల రోజుల్లోనో జరిగేది కాదని, నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలన్న తపన ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. దేశంలోని అతి పెద్ద శాఖల్లో రైల్వే ఒకటని... ఎక్కువ మంది ప్రయాణికులను గమ్యస్థానం చేర్చడంలోనూ, పెద్ద ఎత్తున సరకు రవాణా చేయడంలోనూ ప్రధాన భూమిక పోషిస్తోందని చెప్పారు. కీలకమైన ఇలాంటి శాఖ అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ, ఆధునికీకరణతో మోడల్ స్టేషన్లు గా తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో మొత్తం 18 స్టేషన్లను ఎంపిక చేయగా, అందులో మన విజయనగరం స్టేషన్ కూడా ఉండటం స్థానిక శాసనసభ్యునిగా ఆనందం కలిగిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. మోడల్ స్టేషన్ తో ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలు కలుగుతాయని వివరించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం తలపెట్టినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని గుర్తు చేశారు. ఒక విజన్ ఉన్న నేత సారథ్యంలో దేశం అన్ని రంగాల్లోనూ ముందుకుపోతోందని కొనియాడారు. విజయనగరం జంక్షన్ పలు రాష్ట్రాలను కలిపే ముఖ్య కూడలి అని, ఈ స్టేషన్ అభివృద్ధి చెందితే పలు రాష్ట్రాల ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఈ జంక్షన్ అభివృద్ధి చెందనుండటంపై స్థానిక శాసనసభ్యులుగా చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు రైల్వే అధికారులు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, భాజపా నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు బహిరంగ సభకు ఏర్పాట్లు పరిశీలించిన టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీలు

విశాలాంధ్ర - పార్వతీపురం : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9న పార్వతీపురం పర్యటనలో భాగంగా బహిరంగసభ ఏర్పాట్లుకు సంబందించి స్థలపరిశీలనను ఆదివారంనాడు పలు ప్రాంతాలను పార్వతీపురం నియోజక వర్గం ఇంచార్జి బోనేల విజయ్ చంద్ర,మాజీ శాసనమండలి సభ్యులు,రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, టీడీపి మండల అధ్యకషుడు దొగ్గ మోహన్ తదితర నాయకులు కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్టపడి పనిచేయడమే ముందున్న లక్ష్యమని వారు తెలిపారు.

జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - సీతంపేట : జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని ఆదివాసీల కోసం కోసం ప్రత్యేకమైన చట్టాలు రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికి అమలు చేయటంలో ప్రభుత్వాలు అలసత్వం చూపుతున్నాయని గిరిజన నేత వడాల భూదేవి అన్నారు. ఆదివారం సీతంపేట లో దండకారణ్య వియోచన సమితి డి ఎల్‌వో ఆద్వర్యంలో మణిపూర్ ఘటనకు నిరసనగా ఎన్టీఆర్ పార్క్ నుంచి సామాజిక భవనం వరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం సామాజిక భవనంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూదేవి గారు మాట్లాడుతూ గిరిజనుల కోసం ప్రత్యేకమైన చటాలు ఉన్నప్పటికీ అమలు చేయటంలో ప్రభుత్వాలు అలసత్వం చూపుతున్నాయన్నారు. గిరిజన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో ప్రశ్నించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. జీఓ నంబర్ - 3 రద్దు పై ఒకరు స్పందించలేదన్నారు.అలాగే యస్టీ జాబితా లో ఇతరులను చేర్చే కుట్ర ను పార్టీ లు తలపెడుతుంటే అడ్డుకోవల్సిన ప్రజా ప్రతినిధులు మద్దతు తెలపటం దుర్మార్గం అన్నారు. గిరిజనులకు అన్యాయం జరుగుతున్న తరుణంలో గిరిజన సంఘాలు ఉద్యమించాలని సూచించారు. ఇప్పటికే గిరిజన సంఘ నాయకుల పై తప్పుడు కేసులు బనాయించి ఉద్యమాన్ని అనగతొక్కాలని చూస్తున్నారని విమర్శించారు. న్యాయ బద్ధమైన డిమాండ్లకు ఐక్య పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గొంప క్రిష్ణ విద్యా సంకల్ప సేవ అమోఘం

తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు ఎం.శ్రీభరత్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ ఏర్పాటు చేసిన విద్యా సంకల్ప సేవ అమోఘమని గీతం విద్యాసంస్థల చైర్మన్, టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ కొనియాడారు. ఎస్.కోట పుణ్యగిరి కళాశాల ఆవరణలో ఆదివారం గొంప క్రిష్ణ విద్యా సంకల్పంలి పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ విద్యా సంకల్పం పరీక్షలో మొత్తం ఆన్లైన్లో 1310, ఆఫ్‌లైన్లో 50 మంది నమోదు చేసుకున్నారు. కాగా 920 మంది సభ్యులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5:00 గంటలకు ముగిసింది. విద్యార్థులు తమ విజ్ఞానం, నైపుణ్యాలను ప్రదర్శించడానికి తగినంత సమయాన్ని అనుమతించారు. ఈ పరీక్ష తర్వాత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ కెరీర్ గైడెన్స్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గీతం విద్యాసంస్థల అధినేత, విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఇంచార్జ్ భరత్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. అనంతరం గొంప క్రిష్ణ మాట్లాడుతూ 'గొంప క్రిష్ణ విద్యా సంకల్పం' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీ పరీక్షకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శృంగవరపుకోట యువతకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసారు. శృంగవరపుకోట యువతకు చేయూతనిచ్చే విధంగా ప్రారంభించిన ఈ గొంప క్రిష్ణ విద్యా సంకల్పంలో భాగంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని యువతకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లగుడు రవికుమార్ (జామి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు), గొంప వెంకటరావు (వేపాడ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు), గొరపల్లి రాము (కొత్తవలస టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు), బండారు పెదబాబు (జామి మండలం మాజీ జడ్పీటీసీ), రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), రెడ్డి పైడి బాబు (జామి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు), గుమ్మడి భారతి (శృంగవరపుకోట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు), జుత్తాడ రంసత్యం (మండల పార్టీ సెక్రటరీ), శృంగవరపుకోట నియోజకవర్గం యువత, మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహంగా ఐక్యతతో ప్రగతి సాధిద్దాం : రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసిరాజు

విశాలాంధ్ర - బొబ్బిలి : కలిసి కట్టుగా గెలిచే జట్టుగా స్నేహంతో ఐక్యతతో సమాజానికి సేవనందిస్తూ ప్రగతి సాధిద్దాం అంటూ బొబ్బిలి రోటరీ క్లబ్ ప్రతి నిధులు ఐక్యతను చాటారు. ఆది వారం స్నేహితుల దినోత్సవ సందర్భంగా శ్రీ సూర్య రెసిడెన్సీ లో సమావేశాన్ని అధ్యక్షులు జెసి.రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినికరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ ను కట్టి శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచారు. అనంతరం అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ సంస్థ ఫ్రెండిషిప్ మరియు ఫెలోషిప్ కి అధిక ప్రాముఖ్యత నిస్తున్నదని అన్నారు. రోటరీకి కుల, మత, ప్రాంతీయభేదాలు ఉండవని సభ్యులంతా స్నేహంతో ఆలోచనలను గౌరవించుకుంటు సమానాభావంతో సేవాకార్యక్రమాల నిర్వహిస్తామన్నారు. రోటరీ సభ్యులు కేవలం స్నేహం, ఫెలోషిప్ ద్వారా ప్రపంచ స్నేహాన్ని కోరుకుంటాడాని అన్నారు. కార్యక్రమంలో సభ్యులు జి.శ్రీనివాసరావు, చంద్ర కిషోర్, శ్రీనివాసన్,కె నాగరాజు, కె.రామ కృష్ణ శ్రీ హరి, మురళి, కుమార స్వామి, రొట్రాక్టు సభ్యులు రమ్య, భవాని పాల్గొన్నారు.

ఆస్ట్రేలియన్ ఇంజనీర్ సెంచూరియన్ సందర్శన

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ఆస్ట్రేలియన్ ఇంజనీర్ సెంచూరియన్‌ను ఆదివారం సందర్శించారు.ు సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యాపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడం ఎలా? అనే అంశాలపై ఆస్ట్రేలియాకు చెందిన పర్యావరణ ఇంజనీర్ బెతానీ జార్జి వివరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కె.మహంతితో భేటి అయ్యారు. అనంతరం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి ఏయే చర్యలు చేపట్టారు? ఇంకా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే అంశాలను వివరించారు. అనంతరం ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, డీన్ డాక్టర్ సన్నీ డియోల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

విశాలాంధ్ర - బెలగాం : మలేరియాతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెబ్బ గ్రామానికి చెందిన గిరిజన బాలిక మరియమ్మకు, పాము కాటుకు గురై విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న టిక్కబాయి ఆశ్రమ పాఠశాల విద్యార్థి సిద్దుకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయిబాబులు డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నాడు - నేడు పనుల్లో అన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహంలో ఎఎన్ఎం బోధన, బోధనేతర ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలను పెంచాలని, గిరిజన సంక్షేమ శాఖ లో పెండింగ్ డైట్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు.

హిమశ్రీ ప్రతిభ గర్వకారణం : కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : క్నోలో జరిగిన జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో విజయనగరానికి చెందిన టి.హిమశ్రీ రెండో స్థానంలో నిలిచి రజత పతకం సొంతం చేసుకోవడం మన ప్రాంతానికే కాక, రాష్ట్రానికే గర్వకారణమని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈ మేరకు ఆదివారం వైఎస్సార్ నగర వద్ద నిర్వహించిన కార్యక్రమంలో క్రీడాకారిణి హిమశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. గతంలోనూ ఈమె రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. స్థానిక కస్పా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని సెప్టెంబర్‌లో కేరళలో జరిగే సాయ్ లీగ్ పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. అక్కడా విజయం సాధించి విజయ నగరం ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, అందులో భాగంగా క్రీడా రంగానికీ పెద్దపీట వేస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో టైక్వాండో అభివృద్ధికి అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ (చారి) చేస్తున్న కృషిని కోలగట్ల ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపటాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్, జోనల్ ఇన్చార్జ్ ముచ్చు శ్రీను యాదవ్, కార్పొరేటర్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 11 డివిజన్ కాటవీధి రామ మందిరం నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కార్య క్రమంలో మేయర్ విజయ లక్ష్మి, జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్లను అందజేశారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు వెంపడాపు శ్రీనివాసరావు, అప్పారావు మాట్లా డుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టి దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు నిలబెట్టుకున్నారని కొనియాడారు. అర్హతే ప్రామా ణికంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రజా సంక్షే మాన్ని పూర్తిస్థాయిలో అందిస్తున్నారని అన్నారు. స్థానికంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నగరాభివృద్ధికి కంకణం కట్టుకొని ఆ దిశగా అడుగులు వేసారని అన్నారు. రానున్న రోజుల్లో నగరం మరింత అభివృద్ధి చెంది హైటెక్ నగరం మాదిరిగా రూపుదిద్దు కోనున్నదని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, డివిజన్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం

విశాలాంధ్ర - గజపతినగరం : జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం కావాలని జనసేన పార్టీ గజపతినగరం నియోజకవర్గ నాయకులు మర్రపు సురేష్ కోరారు ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో దత్తిరాజేరు మండల జన సైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా కిట్లును వంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదాడ మోహన్ రావు పాల్గొన్నారు.

డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి కన్నుమూత

- గజపతినగరం : వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించి ప్రముఖ వైద్యులుగా పేరు గాంచిన డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి 81 శనివారం రాత్రి కన్నుమూశారు. డాక్టర్ మూర్తి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆయన వైద్యునిగా లైన్స్ క్లబ్ గవర్నర్ గా ప్రేమ సమాజం అధ్యక్షులుగా సేవలు అందించారు వైద్యరంగంలో జాతీయ స్థాయిలో అవార్డులు పొందారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లో దిట్ట గా నిలిచారు ఆయన మరణ వార్త విన్న నియోజకవర్గ ప్రజలు నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు గజపతినగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ఆదివారం ఉదయం ఆయన భౌతికకాయాన్ని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మరియు కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కొవ్వత్తులతో కాంగ్రెస్ పార్టీ నిరసన

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిధిలో గల కోమటిపల్లి హైవే రోడ్ పై మణిపూర్ లో జరుగుతున్న హింసాత్మక ఘటనపై గజపతినగరం నియోజకవర్గం దత్తిరాజేరు మండల కాంగ్రెస్ పార్టీ సీసీ డెలిగేట్ గాదాపు కూర్మినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తులతో నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి హింశాత్మక ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.

సామాజిక సేవ రోటరీ క్లబ్ ప్రధాన ధ్యేయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సామాజిక సేవ రోటరీ క్లబ్ ప్రధాన ధ్యేయమని రోటరీ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్త) పేర్కొన్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సుజాత కన్వెన్షన్ హాలులో ఆదివారం రోటరీ డిస్ట్రిక్ట్ ప్రతినిధుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గవర్నర్ సుబ్బారావు ప్రసంగిస్తూ అంతర్జాతీయ స్థాయిలో విస్తరించి ఉన్న రోటరీ క్లబ్ యొక్క ప్రథమ లక్ష్యం సామాజిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ అని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి ఏటా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు, గ్రామాలకు రక్షిత మంచినీటి పథకాలు నిర్మిస్తున్నామని వివరించారు. వీటితోపాటు పోలియో నియంత్రణకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. పట్టణాలలో రక్త నిధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు లక్షలాది రూపాయలు వెచ్చించి సమకూర్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ సెమినార్ లో రోటరీ మెంబర్షిప్ లక్ష్యంగా శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు ఉన్న అన్ని క్లబ్బు లో ప్రతినిధుల కు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం క్లబ్బు అధ్యక్షుడు వి.వి రాజేష్, అరుణ్ సొధాని, టీఎల్ఎస్ మూర్తి, యునైటెడ్ శ్రీనివాస్, జి.శివకుమార్, మడిపల్లి రామారావు, డాక్టర్ వెంటేశ్వరరావు, ఆర్ శంకర్ రెడ్డి , అనీష్, బత్తుల చందు, కాపుగంటి రవి , మాటూరు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి రోటరీ క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు.

జంపా చనిపోయినా బతికున్నట్లే : జన విజ్ఞాన వేదిక నాయకులు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యుడు జంపా కృష్ణ కిషోర్ మరణం జన విజ్ఞాన వేదికకు తీరని లోటుని,మృతి చెందిన తర్వాత కూడా ఆయన బ్రతికి ఉన్నట్లేనని జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ ఎం.వి. ఆర్ కృష్ణాజి, డాక్టర్ ఎం.వి.ఎన్ వెంకట్రావు అన్నారు. కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జంపా కృష్ణ కిషోర్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ కిషోర్ తన జీవితాన్ని జన విజ్ఞాన వేదిక ద్వారా సమాజానికి అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. జంప మృతదేహాన్ని సిద్దార్థ మెడికల్ కళాశాలకు ఆయన కుటుంబ సభ్యులు అప్పగించి జంపాను ఇంకా బతికించారని అన్నారు. జంప రచయిత, విశ్లేషకుడు కానప్పటికీ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా నిరంతరం సమాజ చైతన్యానికి కృషి చేసిన మహానీయుడని అన్నారు. ఆయన ఏ కార్యక్రమాన్ని అయినా ఒంటి చేత్తో నడిపించగలిగే శక్తి కలిగిన వ్యక్తిగా నిరూపించుకున్నారని పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం అనారోగ్యం పాలైన జంప ప్రతిక్షణం మృత్యువుతో పోరాడుతూ, తన గురించి తాను ఆలోచించుకోకుండా ఆఖరి క్షణాల వరకు సమాజం గురించే ఆలోచిస్తూ చనిపోయారని భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. జంపా ఆసుపత్రిలో అంపశయ్య పై ఉన్నప్పటికీ ఆయన చివరి క్షణాల వరకు భవిష్యత్తు కార్యాచరణ గురించి సూచనలు చేయడం ఆయన కార్యదీక్షకు నిదర్శనమని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు గంట్రేటి లక్ష్మణరావు, గంట్రేటి శ్రీనివాస రావు, అల్లూరి శివ వర్మ, శాంత కుమారి, షిణగం శివాజీ, షణ్ముఖ రావు, సూర్యనారాయణ, చిరంజీవి, కాంతారావు, సీరాపు శ్రీను, గురజాడ పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప పాల్గొన్నారు.

ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మున్సిపల్ ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతూ ఆగస్టు 7న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శంకర్రావు ఎన్వై.నాయుడు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పిలుపునిచ్చారు. పార్వతీపురం మున్సిపాలిటీ ఆవరణలో కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రతం చేస్తామని అన్నారు. ఆగస్టు ఏడు కలెక్టరేట్ కార్యక్రమాన్ని పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రికల్, వాటర్ సెక్షన్, ఇంజనీరింగ్ విభాగం తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పార్వతీపురం మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సింహాచలం మల్లేష్ శ్రామిక మహిళ నాయకులు ఎన్ నిర్మల పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ గాయకుడు గద్దర్ మృతి పీడిత ప్రజలకు తీరని లోటు

అంబేద్కర్ అందరివాడు సాధన సమితి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజాయుద్ధ నౌక ప్రయాణం ఆగిపోయింది,పీడిత ప్రజలు ఆయన్ను మరువరు అని అంబేద్కర్ అందరివాడు సాధన సమితి ప్రతినిధులు బొంగ భానుమూర్తి, మల్లాన స్వాతి అన్నారు.. ఈ రోజు స్థానిక రమా బాయి చారిటబుల్ ట్రస్ట్, అయ్యప్ప నగర్‌లో గద్దర్‌కు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు భానుమూర్తి, స్వాతి మాట్లాడుతూ ఆగష్టు 6 ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చుండూరు దళిత దమనకాండను ప్రపంచానికి పాట ద్వారా వెలుగులోకి తెచ్చి, అదే రోజున అస్తమించడం విచారకరం అని అన్నారు,చరిత్రలో ఆయన కళా సేవలు మరువలేనివి, నక్సల్స్ ఉద్యమంలోనూ, పౌరహక్కుల ఉద్యమంలోనూ, దళితుల ఉద్యమం లోనూ, తెలంగాణా ఉద్యమంలోనూ గద్దర్ పాత్ర కొనియాడదగినది, ఉద్యమాలలో ఎన్నో ఆటు పోట్లును, ఎత్తు పల్లాలను, గెలుపు - ఓటమిలకు ఆయన ప్రత్యేక సాక్షి అని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో మధు, సతీష్, వాసు, గణేష్ పాల్గొన్నారు.

బొబ్బిలి రోటరీ క్లబ్‌కి ప్రశంసల వెల్లువ

విశాలాంధ్ర - బొబ్బిలి : సమాజంలో ప్రజలకు విశేష సేవలు అందించటం లోను ,క్లబ్ బలోపేతం అయ్యేలా నూతన సభ్యులను చేర్చటం లోను కృషి చేసిన బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు, కార్యదర్శి జెసి.రాజు, మెంబర్షిప్ చైర్ కె.చంద్రకిశోర్, కోసాధి కారి శీనివాసన్ లను ప్రశంసించారు. ఆదివారం విజయనగరం సుజాత కన్వెన్షన్స్‌లో నిర్వహించిన రోటరీ డిస్ట్రిక్ట్ 3020 మెంబర్షిప్ సెమినార్ లో గవర్నర్ సుబ్బారావు, పాస్ట్ గవ ర్నర్ భాస్కర రామ్ బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి.రాజుకు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రతి రొటేరియన్ సామాజిక భాద్యత కలిగి చేయగలిగినంత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో బొబ్బిలి రోటరీ ప్రతినిధులు గెంబలి శ్రీని వసరావు, నాగరాజు, రామ కృష్ణ,కె కుమార స్వామి, కె.మురళి, పి.రవి, హమీద్, ఎం.వేణు గోపాల నాయుడు ఉన్నారు.

సమాజానికి దిక్సూచి విలేకరులే : ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సమాజానికి దిక్సూచి విలేకరులేనని శాసనసభ ఉపసభాపతి, విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) 26వ మహాసభలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ సమాజానికి ఎన్నడు దిక్సూచి వలె నిలుచున్నది కేవలం విలేకరులేనని వారిని ఎన్నడూ గౌరవంగా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాల విలేకరులు అంతా ఈ కార్యక్రమంలోపాల్గొనడంఅభినందనీయమన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారం ఇప్పించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత విలేకరులు తమ ఆదాయాలను సైతం పక్కనపెట్టి కేవలం సేవా దృక్పథంతో పనిచేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం తాను జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా ఎదగడానికి విలేకరులు కూడా ఒక కారణంగా చెప్పుకోవచ్చు అన్నారు. జిల్లాలో ఉన్న విలేకరులకు ఎటువంటి సమస్య వచ్చినా తనకు చెప్పవచ్చు అన్నారు. అనంతరం ఎమ్మెల్సీలు రఘురాజు, పివివి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ సమాజంలో నిబద్ధతగల వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే వారు కేవలం విలేకరులేనన్నారు. ఏపీయూడబ్ల్యూజే సభ్యులు ఇంతమంది ఉండడం చాలా అభినందనీయమన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులను నిర్వహించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ ఇంతమంది విలేకరుల ఉన్నచోటకు తనను పిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలో తమ కుటుంబాలను సైతం పక్కన పెట్టి విధులు నిర్వహిస్తున్న వీరికి ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయు నాయకులు సురేష్ కుమార్, డి అచ్యుతరావు చిన్న మధ్య తరహా పత్రికల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు నల్లి ధర్మారావు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి పి ఎస్ ఎస్ వి ప్రసాద్, జె శేషగిరి, పంచాది అప్పారావు, నాగరాజు, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెంటాడ జెడ్పి హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలోని కెఎల్ పురంలో గల ఒక ప్రయివేట్ హాల్ లో ఆదివారం ఫ్రెండ్ షిప్ డే ను పురస్కరించుకుని మెంటాడ జెడ్పి హై స్కూల్ 1995-96 పదో తరగతి బ్యాచ్ ఆత్మీయ కలయిక-2023 వేడుకను ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాది మూడు జిల్లాలతో పాటు దేశ, విదేశాల్లో స్థిరపడ్డ బాల్య మిత్రులంతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యాభ్యాస కాలం నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉద్వేగ భరిత వాతావరణంలో ఒకరికొకరు తమ సంతోషాన్ని పంచుకున్నారు. విలువలతో కూడిన నాటి ఉపాధ్యాయులు, వారితో తమకున్న సన్నిహిత్యాన్ని, వారి నుంచి నేర్చుకున్న విద్యా బోధనలు గుర్తు చేసుకుని భావోద్వేగాలకు లోనయ్యారు. ఈ సందర్భంగా సమాజానికి తమ వంతు తోడ్పాటునందించే సేవా కార్యక్రమాలు చేసేందుకు అంతా కలిసి కట్టుగా అడుగులు వేద్దామని తీర్మానించుకున్నారు. అత్యావసరంలో ఉన్న తమ బ్యాచ్ మిత్రులకి సహాయ సహకారాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. బాల్య స్నేహం, ఆ స్నేహంలో ఉన్న అనుబంధంను చాటి చెబుతూ ప్రతి ఏటా స్నేహితుల దినోత్సవం నాడు ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ఈ వేడుకలకి నేతృత్వం వహించిన కన్నా సాహెబ్ తెలిపారు.

మత్స్య సంపద అభివృద్ధికి తోడ్పడాలి : వేముల తిరుపతయ్య

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి తోర్పడాలని జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య అన్నారు. ఆర్ సి యం ఆవరణలో జిల్లాలో గల మత్స్యకార సహకార సంఘాలు తో శాఖ పరిధిలో ఉన్న చెరువులలో చేపపిల్లల ఉత్పాదన పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద జిల్లాలో గల 110 పరిధిలో ఉన్న చెరువులలో, రిజర్వాయర్లు లో 21. 58 లక్షల చేప పిల్లలను బి.సి సొసైటీలకు 40% సబ్సిడీ పైన 60% లబ్ధిదారుని వాటా క్రింద, ఎస్.సి, ఎస్ టి సొసైటీలకు 60% సబ్సిడి పైన 40% లబ్ధిదారుని వాటా క్రింద చేపపిల్లలు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. చేప పిల్లలు వేసినట్లుగా సంఘ తీర్మానం సమర్పించాలని అన్నారు. దుమ్మంగ ఫిష్ సీడ్ ఫారం ద్వారం మరో 10 లక్షలు వరకు చేపపిల్లలు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఆయా సంస్థల పరిధిలో గల శాఖ పరిధిలో గల చెరువుల్లో పంపిణీ చేయటానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఐటిడిఏ ద్వారా 200 మంది ఎస్ టి లబ్ధిదారులకు 3 వేలు చేపపిల్లలు చొప్పున ప్రతిపాదనలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. 2 ఫిష్ కియోస్క్ యూనిట్స్, ఐదు ఫిష్ ట్రాన్స్ పోర్స్ వెహికల్స్ కొరకు ఎస్‌టి లబ్ధిదారులకు 3 లక్షలు ఇవ్వడం జరుగుతుదని తెలిపారు. కొత్తగా చేప పిల్లలు పెంపకానికి చేరువులు నిర్మించ డానికి 27 మంది ఎస్‌టి లబ్ధిదారులకు లక్ష పది వేలు, అదనంగా పి ఎమ్ ఎమ్ ఎస్‌వై పథకంలో 60% సబ్సిడీని ఇన్ పుట్స్ కు ఇవ్వడం జరుగుతుదని, ఆయా ఎస్ టి లబ్ధిదారులు 10% క్రింద లబ్ధిదారుని వాటా చెల్లించాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఫిష్ ఆంధ్రా - ఫిట్ ఆంధ్రా క్రింద 50 స్టోర్స్ ట్రయిల్ రన్ లో ఉన్నాయని, సాలూరు డివిజన్ పరిధిలో 26 షాప్స్, పాలకొండ డివిజన్ పరిధిలో 24 షాప్స్ బిసినెస్ ఆపరేషన్స్ జరుగుతుందని తెలిపారు. అదనంగా 20 షాప్స్ ఏర్పాట య్యేందుకు చర్యలు తీసుకోవటం జరుగు తుందని అన్నారు.ఫిష్ ఆంధ్రా షాప్స్ అన్నిటికీ ఆక్వా బిజినెస్ ఆపరేషన్స్ క్రింద ఏ పి ఎస్ ఏ డి ఏ -2020 చట్టం ద్వారా లైసెన్స్ సదుపాయం కూడా అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మణ రావు, డి ఎఫ్ సి ఎస్ డైరెక్టర్స్ కంచు వెంకటరమణ,మత్స్యకార సహకార సమితి స్టేట్ లీడర్స్ యు. మహేష్, ముల్లయ్య, మత్స్యకార సంఘ అధ్యక్షులు, సెక్రటరీలు గ్రామ మత్స్యకార సహాయకులు తదితరులు పాల్గొన్నారు.